నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,19 ఆగస్టు 2024

అక్క చెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు - ఎంపీ

ఏలూరు,మేజర్ న్యూస్: రాఖీ పండుగ సందర్భంగా మహిళల ందరికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతీ, సంప్రదా యాలకు, కుటుంబ విలువలకు, అన్నా చెల్లెళ్ళ అక్క తమ్ముళ్ళ అనురాగబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

నేడు గొర్రెల,మేకల పెంపకం దారుల అవగాహన సదస్సు మంత్రి రాక

అగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధి చిన్నగిరిపల్లి గ్రామంలో సోమవారం గొర్రెల,మేకలకు నట్టల నివారణకు మందు, పెంపకం దారుల నిర్వహించే అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విచ్చేయు చున్నరని ఎంపీడీఓ పి.శంకర్రావు తెలిపారు. కావున అధికారులు, గొర్రెల,మేకలపెంపకందారులు ,రైతులు తదితరులు పాల్గొన్నాలని అన్నారు.

బైనేరు వాగ మీద కూలిన వంతెనపై
స్పందించిన ఎంపీ,ఎమ్మెల్యే

ఏలూరు,మేజర్న్యూస్: జంగారెడ్డి గూడెం బైనేరు వాగువద్ద ఉన్న శివాలయ పరిసరాలను చెత్త డంపింగ్ యార్డుగా మార్చటం, బైనేరు వాగు పై కూలిన ఆర్అండ్బి వంతెనపై సోషల్ మీడియాలో వచ్చిన ఫిర్యాదుపై ఎంపీపుట్టామహేష్కుమార్, చింతలపూడి శాసన సభ్యులు రోషన్కుమార్ స్పందిం చారు. జిల్లా కలెక్టర్కు లేఖ వ్రాసి సంబంధిత అధికారులు ఆపరిసరాలు పరిశీలించి తగుచర్యలు తీసుకోవలసింది గా ఎంపి కోరారు. 2019లో మంజూరైననర్సాపురం నుండి అశ్వారావుపేట వరకు రోడ్డు పనుల్లో చేర్చబడిన ఈ బైనేరు వాగు వంతెన సెంట్రల్ రోడ్ ఫండ్(టిఆర్ఎఫ్ గ్రాంట్)నుండి రూ.4.00 కోట్లతో మంజూరు అయ్యిందని, టెండర్ల ఖరారు, విధాన పరమైన, సాంకేతిక జాప్యం కారణంగా గ్రౌండింగ్ కాలేదనిఈ జాప్యం కారణంగా కొత్త ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం రీ-ఎస్టిమేట్ చేయవలసిన అవసరం ఉన్నందు వలన ప్రాజెక్ట్ ఆలస్యమైందన్నారు. టెండర్ల ప్రక్రియను మరల త్వరగా పూర్తిచేసి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని ఎంపీకోరారు. విషయంలో అవసరమైనచర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులకు తగినఆదేశాలు జారీచేయ వసిందిగా ఎంపీ కలెక్టర్ను కోరారు.

వరద బాధితులకు ఇబ్బంది కలగకూడదు

- మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు
- మీ రుణం తీర్చుకోలేనిది
- కాంబోట్లపాలెం,గుంపర్రు గ్రామాల్లో వరద సాయం

పాలకొల్లు,మేజర్న్యూస్: నియోజకవర్గం నాకుటుంబ సభ్యులైన ప్రజలు మూడుసార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని, నేను మంత్రిగా ఎక్కడున్నా మీకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చానని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆదివారంయలమంచిలి మండలం కాంబోట్ల పాలెం గ్రామంలోరూ 14.60 లక్షలు రూపాయలతో సిసి అంతర్గత రహదారుల నిర్మాణమునకుశంకుస్థాపన. 205కుటుంబాలకు, గుంపర్రు గ్రామంలో 170కుటుంబాలకు 25 కేజీలు చొప్పున బియ్యం, నిత్యవసర సరుకులను మంత్రి రామానాయుడు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ అయిదు ఏళ్ల పాలనలో రాష్ట్రంలో 14 లక్షలు కోట్లు అప్పులు తెచ్చి పక్కదారి మళ్లించి, ఖజానా ఖాళీ చేసి,ప్రతి వ్యక్తి మీద రూ 2.50 లక్షలు అప్పు నెత్తిమీద పెట్టారన్నారు. తెలుగుదేశం, బిజెపి,జనసేన ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చారనిఅన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి సంతకం డీఎస్సీ 16,500 పోస్టులకు

మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆగస్టు 15 తేదీన అన్నా క్యాంటీన్లు ప్రారంభించామని, నిరుపేదకు కేవలం 15 రూపాయలకు మూడు పూటలు కడుపునిండా భోజనం చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్చి పంచాయతీ రాజ్ ఈఈ యస్.శ్రీనివాస రావు, ఇంచార్చి తహశీల్దారు బాజీ సత్యనారాయణ, యంపిడివో సి.హెచ్.త్రిశూలపాణి,డిఇలు కె.దుర్గాస్వామినాయుడు, సి.హెచ్.సత్య నారాయణ,ఏఈలు వర్ధనపుశ్యాంబాబు,కె.శ్రీనివాస్, గ్రామ సర్పంచులు అనిశెట్టి మల్లిక,తుంగా అమూల్య, యంపిటిసి సభ్యులు కంభాల సత్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

బంజారా కన్నె పిల్లల కలల పండుగ తీజ్

టి.నర్సాపురం,మేజర్ న్యూస్:కృష్ణాపురం గ్రామంలో బంజారా బజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలు జీవితంలో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ అత్మస్థైర్యంతో ఎదిగేందుకు బంజారాలు తీజ్ పండుగను చేస్తారని అన్నారు..తొమ్మిది రోజుల పాటు బంజారా ఆడపిల్లలు ధర్మ దీక్ష చేపట్టి తమ పూర్వీకుల త్యాగాలను స్మరించుకుంటూ ఆట, పాటలతో చాలా ఉత్సాహభరితంగా ఈ తీజ్ పండుగను చేసుకుంటారని అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ పంటలు బాగా పండాలని, పశు సంపద బాగా పెరగాలని, గ్రామం సిరి సంపదలతో వెల్లివిరియాలని బంజారాలు తీజ్ పండుగను ప్రతి ఏడాది శ్రావణమాసంలో జరుపుకుంటారని అన్నారు. తొమ్మిది రోజుల ఈ తీజ్ దీక్షను భూక్యా హిమజ, జరభల నాగమ్మ, లావుడియా భవాని, కసక మహా లక్ష్మి, దీపిక, నాగ భవాని, తనుజ, హర్షిత మొదలగు 10 మంది ఆడపిల్లలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్,భూక్యా బిగనాధం,ధరావత్ రవి, జరభల పూర్ణయ్య, భద్రయ్య, బంగారు బాబు, సత్తి బాబు, భద్రమ్మ,అరుణ,భాగ్య లక్ష్మి, కృష్ణలీల మొదలగువారు పాలుగొన్నారు.

సిపిఎం నేత శ్రీ రామ్మూరి మృతికి సంతాపం

ఏలూరు,మేజర్ న్యూస్: సిపిఎం సీనియర్ నాయకులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నాయకులు వలవల శ్రీ రామ్మూర్తి (90) మృతి పార్టీ ఉపాధ్యాయ రైతు సంఘం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటుని సిపిఎం జిల్లా కేంద్రం శాఖ కార్యదర్శి పి ఆది శేషు తెలిపారు శ్రీరామ మూర్తి మృతికి జోహార్లు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి తెలియజేశారు 25 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ పూర్తి చేసుకుంటూ మిగిలిన కాలాన్ని ప్రజాతంత్ర ఉద్యమానికి అంకితం చేశారని ఆదిశేషు తెలిపారు.

అర్హులైన ప్రతి పేదవాడికి మూడు సెంట్ల ఇంటి స్థలం
- జగనన్న కాలనీలు అంతా అవినీతిమయం

పెదవేగి,మేజర్ న్యూస్: దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు మర్యాదపూ ర్వకం గా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకు రాగా, ప్రజల కష్టాలను, సమస్యలను ఆలకించిన ఎమ్మెల్యే సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ "జగనన్న కాలనీల పేరుతో గత వైసిపి ప్రభుత్వం పేదవాడిని మోసం చేసిందని, నివాస యోగ్యం కానీ ప్రాంతాల్లో చేపట్టిన స్థల సేకరణ పేరిట కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించారని, అసంపూర్తిగా పేదవాడి ఇళ్ల నిర్మాణాలు వదిలేసి వైసిపి నాయకులు మాత్రం కోట్ల రూపాయల డబ్బు అక్రమంగా దోచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), బొప్పన సుధా, లావేటి శ్రీనివాస్, నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం జైళ్ల శాఖలో బదిలీలకు అనుమతించాలి

ఏలూరు,మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 15 ప్రభుత్వ విభాగాలలో బదిలీలకు అనుమతించింది. అయితే ప్రభుత్వం బదిలీల పై నిషేధం ఎత్తివేస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 75లో ఆంధ్రప్రదేశ్ కారాగార సంస్కరణల శాఖలో విధులు నిర్వహించే ఉద్యోగుల బదిలీల ప్రస్తావన లేదని ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నంబుల విశ్వేశ్వరరావు తెలిపారు. జైళ్ల శాఖలో దిగువ స్థాయి ఉద్యోగులైన వార్డర్లు, హెడ్ వార్డులు, చీఫ్ హెడ్ వార్డర్లు రాష్ట్ర స్థాయి పరిధిలో విధులు నిర్వహించవలసిన నేపథ్యంలో అనేకమంది ఉద్యోగులు తమ సొంత ప్రాంతాలకు సుదూరంగా విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన అనేకమంది నిరుద్యోగులు రాయలసీమ ప్రాంతాలైన కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కొన్ని సంవత్సరాలుగా జైళ్ళలో విధులు నిర్వహిస్తూ వారి కుటుంబాలకు దూరంగా ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ జీవోలో ఆంధ్రప్రదేశ్ జైల్లో శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మానవీయ దృక్పథంలో ఆలోచించి తమ శాఖలో బదిలీలకు అనుమతించాలని విశ్వేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో తమకు న్యాయం జరగలేదని ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అయినా తమ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేసే విధంగా బదిలీలకు అనుమతించాలని ముఖ్యమంత్రి ,హోం మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు విశ్వేశ్వరరావు వెల్లడించారు.

ఘనంగా జనసేన నేత నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు

టి.నర్సాపురం,మేజర్న్యూస్: టి.నర్సాపురం మండల జనసేన నాయకుడు,ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. వందల సంఖ్యలో నవీన్ అభిమానులు పాల్గొని దుశ్శాలువలతో సత్కరించి.కేక్ ని కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా పవన్ కుమార్ అభిమానులు, జనసేన కార్యకర్తలు టీ.నరసాపురం సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి హర్షాతి రేఖాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ట్రాఫిక్ స్థంభించిపోయింది. కాగా నవీన్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,పార్టీ తీసుకునే నిర్ణయాలను అందరం మండలంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతో అమలు చేద్దాంమని అన్నారు.త్వరలో జరగనున్న పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా సేవా కార్య క్రమాలు చేపట్టడానికి సంసిద్ధులం కావాలని ఆయన పిలుపునిచ్చారు

.తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు అడపా నాగరాజు,గణపధర్మతేజ,ఆరేటివినయ్,మధ్యాహ్నపు ప్రకాష్, పబ్బు జయరాజు, నోముల గణేష్తో పాటు అధిక సంఖ్యలో నవీన్ కుమార్ అభిమానులు పాల్గొన్నారు.

ఫైళ్ల దగ్ధం కేసుపై సమగ్రంగా విచారణ

పోలవరం భూముల సేకరణ,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అవినీతిని బయట పెట్టాలి

ఏలూరు,మేజర్ న్యూస్: పోలవరం ప్రాజెక్ట్ పరిపాలన కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, పోలవరం ప్రాజెక్టు భూముల సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీలోనూ జరిగిన అవకతవకలను బయటా ఎట్టాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఫైల్స్ దగ్ధం అవుతున్నాయని వార్తలు తరచుగా వినిపిస్తున్నాయని, మొన్నమధ్య మదనపల్లి ఆఫీసులోనూ,నిన్న కొవ్వూరు ఎస్టీసీ కార్యాల యంలోనూ,ఈరోజు తిరుమల తిరుపతి దేవస్థానం ఆఫీసులోనూ ఫైల్స్ దగ్ధమైనట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు.

పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులకు అక్కడ కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన పరిహారం విషయంలో కూడా చాలా అవకతవకలు జరిగాయని సిపిఎం పార్టీగా గతంలోనే ఆందోళనలు

చేసిన, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన,పోరాటాలు చేసిన సందర్భాలు ఉన్నాయని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి కూడా ఈ అవకతవకల్లో భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందని, సిపిఎం పార్టీగా ఈ ఘటనలపై ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మహిళపై అత్యాచారయత్నం ఘటనలో దోషులను శిక్షించాలి

ఏలూరు,మేజర్ న్యూస్: సిపిఎం నాయకులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితురాలను ఆదివారం ఉదయం పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ పనులు లేక ఒక కుటుంబం గతకొద్ది రోజులుగా గ్రామం నుండి వచ్చి రోజువారి ఏలూరులో రోజు వారి కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. అటువంటిది రాత్రి సమయంలో మద్యం మత్తులో ముగ్గురు యువకుల భర్తపై దాడి చేసి భార్యనుపై అత్యాచారానికి పాల్పడ్డారని అన్నారు. ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో ఒక వ్యక్తి ముందుగా 100నెంబర్కు ఫోన్ చేస్తే అది పనిచేయక పోవడం, దాని తర్వాత ఆ వ్యక్తి పోలీస్ స్టేషన్కు వెళ్లి సమాచారం అందించినా వెంటనే పోలీస్ లు స్పందించ లేదు అని పత్రికల్లో వచ్చిందని దానిపై విచారణ చేసి చర్యలుతీసుకోవాలని కోరారు. బాధితులరాలి కుటుంబా నికి ఉపాధి చూపించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నగర నాయకులు బి జగన్నాథరావు,కే రామాంజనేయులు, వీవీవీఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏ ఎస్ ఆర్ స్టేడియంలో ఉచిత మెడికల్ క్యాంపు

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వాసవి సుబ్బారావు సీతారాజ్య లక్ష్మీచారిటబుల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యం లో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అధ్యక్షులు ఎస్ ఎం.అక్బర్ తెలిపారు. ఈ సందర్భంగా వాసవి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అనారోగ్యం కలిగినా వెంటనే వైద్యులను సంప్రదించి సత్వర చికిత్స పొందడం ద్వారా వ్యాధులు ముదరకుండా జాగ్రత్త పడవచ్చునని అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో డా.రాఘవరామ్ నంబూరు ఎం.బి.బి.ఎస్., ఎండి.పరీ క్షలు నిర్వహించి అవసరమైన వారికి వాసవి సుబ్బారావు సౌజన్య ంతో ఏర్పాటు చేసిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ జగదీష్,మహిళ అధ్యక్షులు కర్రీ అరుణ, పత్తిపాటి నాగ విగ్నేష్,జంపా సూర్యనారాయణ, విశ్వనాథ మాధవ రావు, ఎస్ కె లాల్ సాహెబ్,జి ఏ గుప్తా,గొంతిన రామకృష్ణ, బాపూజి, జల్లావీరభద్రరావు,సుష్మఫ్యాన్సీఅధినేత గిరి,రవి, సాయి బాబా,మహిళా అధ్యక్షురాలు కర్రీ అరుణ,టి.బాల ప్రసన్న, రమా సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లోకి విద్యాదానమే గొప్పది
- తూరుపు కాపులకు అండగా ఉంటానని హామీ

ఏలూరు,మేజర్ న్యూస్: విద్యాదానం మహాదానమని, విద్యావం తులకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. విద్యతోనే సంపూర్ణ జ్ఞాన సముపార్జన సాధ్యమని పునరుద్ఘాటించారు. ఏలూరు తూరుపు కాపు విద్యా, విజ్ఞాన, అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఏలూరులోని సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో తుమరాడ సూర్యనారాయణ శాశ్వత విద్య నిధి పథకం కింద 150 మంది మెరిట్ విద్యార్థులకు మూడు లక్షల రూపాయలు విలువైన స్కాలర్ షిప్‌లను ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు లంకా వెంకట రామ్మోహన్ రావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బడేటి చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి స్కాలర్ షిప్‌లు అందజేస్తూ ఉన్నత విద్యావ్యాప్తికి కృషిచేస్తున్న తూరుపు కాపు సంఘం సేవలు అభినందనీయమన్నారు. విద్యాదానం ఎంతో గొప్పదని, విద్యను ఏ ఒక్కరు కూడా దోచుకోలేరని, విద్యావంతులు ఎక్కడ ఉన్నా ఉన్నత స్థితిలో ఉంటారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తూరుపు కాపు సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సరిపిడకుల రామారావు, ఏలూరు తూరుపు కాపు విద్యా, విజ్ఞాన, అభివృద్ధి సంఘం కార్యదర్శి అలజంగి శ్రీనివాసరావు, కోశాధికారి కరణం రామ్మోహన్‌రావు, కార్పొరేటర్ తుమరాడ స్రవంతి, సంఘం నాయకులు బంకా ప్రసాద్, పిన్నింటి మహేష్, మజ్జి కాంతారావు, సామంతుల లక్ష్మణరావు, బొరోతు బాలాజీ, గౌడు రంగబాబు, లుకలాపు సత్యనారాయణ, అట్టాడ రామకృష్ణ, సరిది రాజేష్, యాగంటి లక్ష్మీనారాయణ, దాసరి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

చింతలపూడి,మేజర్ న్యూస్: చింతలపూడి జడ్పీ హైస్కూల్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వీరాబత్తిన సంపత్ కుమార్ పై సస్పెన్షన్ వేటు పడింది. సంపత్ కుమార్ స్వగ్రామం సీతానగరం గ్రామం,చింతలపూడి మండలం 8,9 తరగతి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదు చేసిన విద్యార్థులు,విద్యార్థుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించిన డీఈవో.విచారణలో విద్యార్థులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా సంపత్ కుమార్‌ను సస్పెండ్ చేసిన డిఇఓ అబ్రహం

నేడు ఉపాధి హామి పనులు గుర్తించుటకై సమావేశం : ఎంపీడీఓ

అగిరిపల్లి,మేజర్ న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయములలో గ్రామ సభలు నిర్వహించవలసి,ఆగిరిపల్లి మండల ప్రజా పరిషద్ కార్యాలయంలో సోమవారం 2024-25 సంవత్సరమునకు సంబంధించి ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ పధకము క్రింద చేపట్టవలసిన పనులను గుర్తించు నిమిత్తం ఈ నెల 23తేదీన అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయములలో గ్రామ సభలు నిర్వహించవలసి నిమిత్తము,ముందస్తు ప్రణాళిక తయారు చేయుటకై సమావేశం నిర్వహిస్తూ న్నట్లు ఎంపీడీఓ పి.శంకర్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండల అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక హాజరుకావాలని అన్నారు.హాజరు కానివారిపై జిల్లా కలెక్టర్ నివేదిక సమర్పించ బడునని మండల పరిషద్ అభివృద్ధి అధికారి తెలిపారు.

ధ్వజస్తంభ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముదునూరి

నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న సారవ గ్రామంలోని రామాలయం వద్ద, నూతనంగా ఏర్పాటు చేసిన గజస్తంభ ఆవిష్కరణ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముదునూరి ప్రసాదరాజుపాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

ఎస్‌టి వర్గీకరణ చేయండి

- ఎస్‌టి విఎస్ కన్వీనర్ డాక్టర్ దేవరకొండ

ఏలూరు,మేజర్న్యూస్: సుప్రీంకోర్టు సివిల్ అప్పీల్ 2317/2011 తీర్పు ననుసరించి ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని ఎస్టీ వర్గీకరణ సాధన సమితి దేశ ప్రధానిని,అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరింది. ఆదివారం విజయవాడ ప్రెస్ క్లబ్లో ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ఆల్ ఇండియా సారధ్యంలో ఎస్టీ వర్గీకరణ ,క్రీమీలేయర్ అనే అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. చర్చ వేదిక తీర్మానాలను ఏలూరులో విడుదల చేశారు.చర్చ అనంతరం ఎస్టీ వర్గీకరణ సాధన సమితి (ఎస్టీ విఎస్) జాతీయ కన్వీనర్గా డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు,కో-కన్వీనర్లుగా రాచగిరి మధుసూదనరావు,చేవూరి పద్మజ,పాలపర్తి బాలాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్గా కొమరగిరి శ్రీనివాసరావు,కో-కన్వీనర్లుగా గంటిమళ్ళ సత్తిబాబు,దేవరకొండ సాంబశివరావు,బొడ్డు రమేష్బీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్గా మరకల ప్రసన్నకుమార్ కో-కన్వీనర్లుగా ఎరుకలి బాలకృష్ణ,కందుల ఝాన్సీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఎస్టీల్లోని 35 తెగల్లో అంతర్గత సామాజిక న్యాయం కొరవడిందని, వారి మధ్య సమన్యాయాన్ని నెలకొల్పాలని గత 20 సంవత్సరాలుగా వారు వివిధ రూపాల్లో పోరాడుతున్నారని ఎస్టి విఎస్ జాతీయ కన్వీనర్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

ఏపీ రాష్ట్ర కన్వీనర్ కోమరగిరి శ్రీనివాసరావు,జాతీయ కో-కన్వీనర్ రాచగిరి మధుసూదనరావు, జాతీయ కో-కన్వీనర్ చేవూరి పద్మజ, జాతీయ కో - కన్వీనర్ పాలపర్తి బాలాజీ,ఏపీ రాష్ట్ర కో-కన్వీనర్ బొడ్డు రమేష్,దేవరకొండ అరుణ ప్రసంగించారు. నాయకులు ఎస్టీ విఎస్ని 77805 73531లో సంప్రదించగలరని ఏపీ రాష్ట్ర కో- కన్వీనర్ దేవరకొండ సాంబశివరావు అన్నారు.చర్చాసమావేశంలో భూక్య శ్రీనివాసరావు ,జగన్నాథం వాకిలయ్య ,గుబ్బల నాగేశ్వరరావు, ఆవుల ప్రవీణ్, శంకర్ శ్రీను ,కుంభ రవి వర్మ, తిమ్మసత్తి నాగేశ్వరరావు ,కుంభ ప్రభు, చర్లపల్లి దశరథ్ ,కంప విజయ్ కందుల శివయ్య, కర్రె అంబేద్కర్ ,కూతాడ రాములు, దేవరకొండ లలిత వెంకట విజ్ఞాన భరత్ ,ఎల్ ఎస్ రావు, దేవరకొండ విజయ్, బొబ్బిలి నటరాజు, బెనర్జీ ,ఎన్ విజయ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి తరగతి గదులు పూర్తి చేయండి

- ఎమ్మెల్యేకు వినతి

మొగల్తూరు,మేజర్న్యూస్ : మండలంలోని పేరుపాలెం యుపి స్కూల్ ను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆదివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో స్కూల్లో ఉన్న పరిస్థితులు, సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సైకిల్ షెడ్డు నిర్మించుటకు తగు స్థలం ఏర్పాటు చేయాలని, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని ,అదేవిధంగా గత ప్రభుత్వంలో నిధులు లేక అర్ధాంతంగా ఆగిపోయిన తరగతి గదిలను నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వినతి పత్రాన్ని అందిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని స్కూళ్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమడోలులో విద్యార్థుల నిరసన

- గాంధీ బొమ్మ వద్ద కోల్ కత్తా బాధితురాలికి నివాళులు

భీమడోలు,మేజర్ న్యూస్ : కోల్ కత్తాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటనను నిరసిస్తూ భీమడోలు మనసా స్కూల్ విద్యార్థులు శనివారం సాయంత్రం గ్రామంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మహిళపై దాడులకు తెగబడిన వారికి కఠిన శిక్షలు విధించాలని, మహిళా వైద్యులు, సిబ్బందికి తగిన రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల నుండి భారీ ర్యాలీగా గాంధీ బొమ్మ వద్దకు చేరుకుని కోల్ కత్తా బాధిత మహిళా డాక్టర్కు నివాళులు అర్పించారు. దోషులకు కఠిన శిక్ష విధించాలని విద్యార్థులు డిమాండ్ చేసారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిలల్లలో మహిళల పట్ల గౌరవ, మర్యాదలతో ప్రవర్తించేట్లు అవగాహన కల్పించాలని, కోల్ కత్తా ఘటనలో బాధితురాలికి తక్షణ న్యాయం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో మానసా స్కూల్ అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

మెగాస్టార్ జన్మదిన వారోత్సవాలలో ఉచిత వైద్య శిబిరం

మొగల్తూరు,మేజర్ న్యూస్ : పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా 3వరోజు ఆదివారం మొగ ల్తూరు మండలం పేరుపాలెం గ్రామం సచివాలయం దగ్గర డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజుని పురస్కరించుకుని అభిమానులు రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా వారం రోజులపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.మెగా ఫ్యామిలీ ప్రజల కష్టాల్లో ఎప్పుడూ తన వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. చిరంజీవి పిలుపుతో అభిమానులు నిరంతరం రక్తదానం చేయడంతో పాటు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ మెగా అభిమానులు జనసేన,టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్అండ్బీ రహదారిలో అక్రమాలు : టీడీపీ నేతల ఆరోపణ

వేలేరుపాడు,మేజర్న్యూస్ : ఆర్అండ్బీ రహదారిలో 2022 సం.లో అక్రమాలు జరిగాయని టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్,కార్యదర్శికట్టంరాంబాబు,నూపా శ్రీరాములు,కొమ్మన వేంకటేశ్వర రావు,కరుటూరి కృష్ణ,కోటిపల్లి ముత్యాలరావు ఆరోపించారు.ఆదివారం పార్టీ నాయకులతో ఆర్అండ్బీ రహదారిని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వేలేరుపాడు ప్రధాన సెంటర్ ఆర్అండ్బీ రహదారి ఎట్నీపీ ప్రభుత్వం హయాములో దెబ్బతినడంతో అప్పటి ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేయడంతో పనులు చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ రహదారి పనులు చేపట్టక పోవడం తో అక్రమాలు జరిగాయని ఈ విషయంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టర్ హనిమ రెడ్డి పేరుతో బిల్లులు ఆమోదింప చేయడంలో వైసీపీ నాయకులు, ఆర్అండ్బీ అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రహదారి పనులు ప్రారంభించక పోవడంతో 2022 సం.లో జంగారెడ్డి గూడెం ఆర్అండ్బీ డీఈని టీడిపి పార్టీ తరపున కలసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టగానే సంబధిత కాంట్రాక్టర్ హడావుడిగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారానిఈ విషయంపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టాలని కోరారు.నాసిరకంగా వేసిన బీటి రోడ్డు నిర్మాణం చేసిన వారానికే కొట్టుకుపోయి మోకాల్లోతూ గోతులతో దర్శనమిస్తోందని అన్నారు.వేసిన కొత్త రోడ్డు దెబ్బతినడంతో మరలా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడతామని సంబధిత కాంట్రాక్టర్ మెటీరియల్ నిల్వ చేసి ఇంతవరకు రహదారి పనులు చేపట్టక పో వడం పై అనేక అనుమానాలకు తావిస్తోందని తెలిపారు.ఆర్అండ్బీ అధికారులు,కాంట్రాక్టర్లు కుమ్మక్కై రోడ్డు నిధులు దుర్వినియోగం చేశారా,లేదా కాజేసారా అనేది విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

కలకత్తా డాక్టర్ పై ఆటవిక చర్యకు కొవ్వొత్తులతో నిరసన

ఏలూరు,మేజర్ న్యూస్: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆర్ జికార్ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థిని డాక్టర్ మౌమితను అత్యాచారం జరిపి, హత్య చేయడం అనాగరిక ,ఆటవిక పాశవిక చర్య అని, తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్, జాతీయ దళిత నేత డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు.స్థానిక గన్ బజార్ 44వ డివిజన్లో హరికృష్ణ ఏర్పాటు చేసిన మహిళా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ మౌమిత చిత్రపటానికి క్యాండిల్స్ వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూదశాబ్దాలు తరబడి ఈ విధమైన దుర్ఘటనలు దేశంలో జరుగుతూనే ఉన్నాయన్నారు.పాలకులు ఇటువంటి దుర్ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు నూతన చట్టాల్ని తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలవారు కనుమూరి కుమారి, విజయలక్ష్మి, పాప, మరియమ్మ, నల్లమ్మ, బుజ్జమ్మ, బొండమ్మ, అన్నపూర్ణ, మహాలక్ష్మి, దుర్గ, అనేకమంది పాల్గొని క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు.

అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు ప్రజా మన్ననలు పొందుతారు

- ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు ప్రజామన్ననలు పొందుతారని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై వచ్చి పాలకోడేరు ఎంపీడీవోగా వెళుతున్న ఎన్ మురళి గంగాధరరావు ,ముదినేపల్లి ఎంపీడీవోగా వచ్చిన పి మల్లేశ్వరి లను ఎంపీపీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ఇతర ప్రాంతాలకు వెళ్లి వచ్చిన అధికారులు ఇద్దరు మండలంలో అభివృద్ధి పనులు ఎక్కడా ఆటంకాలు లేకుండా సమర్థవంతంగా పనిచేయడం మండల ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకత లేకుండా ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-2 కార్యదర్శులుగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన గ్రామపంచాయతీ కార్యదర్శులు జి.రమేష్,వై శ్యాంసుందర్,పివి నాగలక్ష్మి,షెక్ షెహనాజ్ బేగంలను సత్కరించారు.ఈవో పీఆర్డి దూలం లక్ష్మీనారాయణ,సీనియర్ అసిస్టెంట్ ఎం నాగేశ్వరరావు,జూనియర్ అసిస్టెంట్ వి.సుబ్బారావు, సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

టూ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన వై.వి.రమణ

ఏలూరు,మేజర్న్యూస్: టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నూతన బాధ్యతలు స్వీకరించిన వైవి రమణ సర్కిల్ ఇన్స్పెక్టర్

వెంకటేశ్వర స్వామికి రంగినీడి రూ.51 వేలు విరాళం

నర్సాపురం,మేజర్న్యూస్ : స్థానికకొప్పినీడి వారి వీధిలో వేంచేసిఉన్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిత్యాన్నదానానికి శనివారం రంగినీడి వెంకట సుబ్బారావు 51వేల 116రూపాయలు విరాళంగా అందజేశారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాశ్వత అన్నదాన నిధికి 50వేల దాటి ఇచ్చిన వారి పేర్లను ఆలయం వద్ద లిఖించబడునని దేవాలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది.ఈ సందర్భంగా రంగినీడి వెంకట సుబ్బారావును ఆలయ కమిటీ శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

సూరప్ప గూడెంలో విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి

భీమడోలు,మేజర్న్యూస్: సూరప్ప గూడెం గ్రామంలో ప్రమాదవశాత్తూ విద్యుదాఘా తానికి గురై ఆదివారం ఒక వ్యక్తి చనిపో యారు. భీమడోలు పోలీ సులు తెలిపిన వివరాల మేరకు బోను వెంకట రమణ (52)- ఆటో డ్రైవర్గా పని చేసు్తన్నారు. ఉదయం తన ఇంటి ఎదురుగా గల మురుగు కాలువను శుభ్రపరిచేందుకు అవసరమైన పొడవు వైన వస్తువు కోసం ఆయన తన ఇంటికి సమీపంలో గల వేరొక ఇంటి పై అంతస్తుకు వెళ్లి అక్కడ గల ఇనుపరాడ్ ను తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో దానిని తెస్తుండగా ఆ ఇంటికి సమాంతం ంగా వెళ్ళే విద్యుత్ వైరు లైనును ఇనుప రాడ్ ప్రమాదవశాత్తు తాకింది. దీనితో విద్యుదాఘా తానికి గురైన వెంకట రమణ ఘటనాస్థల్లోనే చనిపోయారు. కేసును భీమడోలు పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలో శంభుని చెరువు పార్క్లో బోట్ షికార్

- ఆదివారం ఆహ్లాదకరంగా గడుపుతున్న చిన్నారులు



పాలకొల్లు,మేజర్ న్యూస్: ఆదివారం సెలవు దినం కావడంతో చిన్నారులంతా పెద్ద వారిని పట్టుబట్టి శంభుని చెరువు వాకింగ్ ట్రాక్ పార్కుకు తీసుకువెళ్లాలని ఒత్తిడి చేస్తుంటారు, ప్రధానంగా ఈ పార్కు ఎంతో ఆహ్లాదకరంగా జనంతో కిటకిటలాడుతోంది, కొందరు వాకింగ్ చేసే పెద్దలైతే విద్యార్థినీ విద్యార్థులు కేరింతలతో జిమ్ము చేయడం కనబడుతుంది, ప్రస్తుత జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పట్టణంలో గల కొన్ని ప్రదేశాలను ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తలో కొన్ని మురికి ఏరియాలు ,సైతం ఆహ్లాదకరంగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది, ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో అప్పట్లో మిగిలిన పనులకు నిధులు ఇవ్వకపోవడం ప్రధానంగా ఈ పార్క్ లో బోర్డ్ షికా ర్ ,స్విమ్మింగ్ పూల్, అలాగే రామగుండం పార్కు, ఓపెన్ ఎయిర్ థియేటర్ కళామందిర్ ఇవన్నీ అరకొరగా మిగిలిపోయాయి, తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక , ఎమ్మెల్యేగా మూడోసారి హ్యాట్రిక్ కొట్టి నిమ్మల రామానాయుడు గెలవడంతో ఈ పనులన్నీ చురుకుగా సాగాలని పలువురు కోరుతున్నారు,

నిత్యాన్నదానానికి రూ.1లక్ష విరాళం

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళం సమర్పించిన భక్తులు ఎన్టీఆర్ జిల్లా నందిగామ గ్రామానికి చెందిన మహంకాళి బలరామకృష్ణమూర్తి దంపతులు ఆదివారం ఉదయంస్వామి అమ్మవార్లను దర్శించుకుని తమపూజలు నిర్వహించుకున్నారు. అనంతరం తూర్పు వైపు గోపురము వద్ద డొనేషన్ కౌంటర్లో మహం కాళి వెంకటేశ్వర్లు, మహాలక్ష్మి పేరున నిత్య అన్నదాన పథకానికి 1లక్ష 1వెయ్యి116 రూపాయలు రూపాయలు విరాళాన్ని అందించారు. సూపరింటెండెంట్ హైగ్రివాచారి దాతకు అన్నదానం బాగుండును శ్రీవాప్రసాదాలనుఅందించి దాతను అభినందించారు

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

కైకలూరు,మేజర్ న్యూస్: భారతదేశం తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374వ జయంతి వేడుకలను కైకలూరు పట్టణంలోని తాలూకా సెంటర్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాడెం వీర వెంకట సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,కర్ణాటక ప్రాంతాల్లో 21 కోటలు కట్టి 30 సంవత్సరాలు పరిపాలన చేసి ఏడున్నర నెల్లు గోల్కొండకు చక్రవర్తిగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బొల్లా శ్యామల రాజు గౌడ్,మారగాని గణపతి, సింహాద్రి కేదారేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, పడమట వాసు, పరసా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలకత్తా డాక్టర్ పై ఆటవిక చర్యకు కొవ్వొత్తులతో నిరసన

20 నుండి 24 వరకు ఆధార్ కార్డుల నమోదు

భీమడోలు,మేజర్న్యూస్ : భీమడోలు మండలంలో ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆధార్ కార్డుల నమోదు, నవీకరణకార్యక్రమాలు చేపట్టినట్టు ఎంపిడిఓ.పద్మావతి దేవి తెలిపారు. దీనికోసం మూడు ఆధార్ మొబైల్ క్యాంప్ యూనిట్లను ఏర్పాటు చేశామన్నారు. దీనిలో భాగంగా గుండుగొలను గ్రామ సచివాలయం కేంద్రంగా పనిచేసే మొబైల్యూనిట్ ఈనెల 20 ,21 తేదీలలో ఆగడాల లంక సచివాలయం కేంద్రంగా, 22, 23వ తేదీలలో చెట్టున్న పాడు గ్రామ సచివాలయం కేంద్రంగా, ఈనెల 24వ తేదీన గుండుగొలను గ్రామ సచివాలయం -3 కేంద్రంగా పనిచేస్తాయని తెలిపారు. పూళ్ళ గ్రామ సచివాలయం కేంద్రంగా పనిచేసే మొబైల్ క్యాంప్ యూనిట్ ఈనెల 20, 21వ తేదీలలో పూళ్ళ గ్రామ సచివాలయం -1 కేంద్రంగా, 22 23వ తేదీలలో పూళ్ళ గ్రామ సచివాలయం-3 కేంద్రాలుగా పని చేస్తాయన్నారు. ఈనెల 24వ తేదీన అంబరుపేట గ్రామ సచివాలయం కేంద్రంగా అందుబాటులో ఉంటాయన్నారు . భీమడోలు గ్రామ సచివాలయం మొబైల్ క్యాంప్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 20,21వ తేదీలలో భీమడోలు గ్రామ సచివాలయం -1 కేంద్రంగా,ఈనెల 22, 23వ తేదీలలో సూరప్పగూడెం గ్రామ సచివాలయం కేంద్రంగా, 24వ తేదీన పొలసానిపల్లి గ్రామ సచివాలయం కేంద్రంగానూ పనిచేస్తాయ న్నారు. ఈ విషయమై విస్తృత స్థాయి ప్రచారం చేయాలని బాధ్యులను ఎంపిడిఓ కోరారు.సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నేడే సంతోషిమాత ఉత్సవాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రత్నప్రసాద్ తెలిపారు. స్థానిక భారతమాత సెంటర్ లో వున్న శ్రీ సంతోషిమాత ఆలయంలో సోమవారం ఉదయం 9 గంటలకు గోపూజతో ఉత్స వాలను ప్రారంభిస్తారని అనంతరం ఆలయప్రధానార్చకులు మంధా ముత్యాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ మరియు అమ్మవారి భక్తుల సహాయసహకారాలతో పలు కార్యక్రమాలు జరుగుతుం దన్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో శైవాగమ విధానముతో శ్రీఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యం మహాన్యాస పూర్వకముగా శ్రీ సంతోషిమాత అమ్మవారికి ఉపనిషత్తులతో ఏకాదశ రుద్రాభిషేకము, ఆవుపాలతో అభిషేకాలు జరుగుతా యన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి స్త్రీలచే సామూహిక సౌభాగ్య సుహాసిని లక్ష కుంకుమార్చన, హోమము, నీరాంజన మంత్రపుష్పములు, చతుర్వేద పారాయణ జరుగుతుందని, భక్తులందరూ విచ్చేసి అమ్మ కృపను పొందాల్సిందిగా కోరారు.